క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

చౌటుప్పల్ రూరల్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని బాలాజీ ఆలయంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సభ్యులు సుర్కంటి కనకారెడ్డి, ఉష్కాగుల రమేష్, చింతల సుధాకర్‌రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిల్లలమర్రి మధుసూదన్, రాజు, కానుగు శేఖర్, శ్రీశైలం,ఆకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు

రాజాపేట : పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో మండలానికి చెందిన పలువురికి చోటు లభించింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బేగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ప్రదీకన్నా, అసోసియేట్ అధ్యక్షులుగా పారుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు శశికుమార్, కుర్రారం ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు పరమేష్, నెమిల ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిలు నియామకమయ్యారు. వీరి నియామకంపై పీఆర్‌టీయు మండల అధ్యక్షుడు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటి బాలరాజు, కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

గుండాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమావతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.రాము, ఒకేషనల్ టీచర్ మహేశ్వరి పాల్గొన్నారు.

ధాన్యాన్ని స్థానిక రైస్‌మిల్లులకే అలాట్ చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మండలంలో పండించిన ధాన్యాన్ని స్థానిక రైస్ మిల్లులకే అలాట్ చేయాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలోమ్‌ను వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కోట రాంచంద్రారెడ్డి సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు కందాడి యాదిరెడ్డి, గొంగిడి వెంకట్‌రెడ్డి, మన్నె పద్మారెడ్డి, పురుషోత్తంరెడ్డి, వారాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్‌గా బాలరాజు

మోత్కూరు : బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్‌గా మోత్కూ రు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కొంగరి బాలరాజును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మహనీ యుల ఆశయసాధనకు కృషి చేస్తానన్నారు.

శత జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

మోత్కూరు : ప్రముఖ విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు సూరోజు తిరుపతయ్య శత జయంతి ఉత్సవ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, అధ్యక్షులుగా అభినయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మర్రి జయశ్రీ, ఎం.డి.జాని, బుస్సా రవి, బోళ్ల హన్మంతు, ప్రధాన కార్యదర్శి దేవినేని అరవింద రాయుడు, కార్యదర్శులుగా మోత్కూరు బ్రహ్మచారి, కాంబోజు మహేందర్, గొడిశాల జ్యోతి, ఆవుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా గూడ గణేష్, దొంతోజు సతీష్‌చారి, తొగిటి మనోహరాచారి, బయ్యని రాజు, కోశాధికారిగా తొర్ర ఉప్పలయ్య, గౌరవ సలహాదారులుగా ఎస్ఎన్.చారి, కె.విద్యాసాగర్, ఎ.రఘురామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో భాస్కరాచారి, రాములు, మంజుల, యాదమ్మ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

రామన్నపేట : కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేష్, మాజీ ఎంపీటీసీ బాలగోని నర్సింహ, బుర్ర శ్రీశైలం, నరేష్, ఆవుల శ్రీధర్, గుజ్జుల సంజీవరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూసీ కాలుష్యాన్ని నివారించాలి

ఆత్మకూరు(ఎం): మూసీ కాలుష్యాన్ని నివారించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం మండలంలోని పల్లెర్లలో గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామ శాఖ 14వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా గుణబోయిన స్వామిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు వంటిపెంటి గోపాల్‌రెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, నాయిని యాదిరెడ్డి, కొమ్ము ఎల్లయ్య, లోడి గోపాల్, కానుకుంట్ల నర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో 'బతుకమ్మ'

యాదగిరిగుట్ట: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో యువజన, క్రీడల జిల్లా అధికారి ధనుంజనేయులు, సెంటర్ ఇన్‌చార్జ్ జానకిరాములు, రాజశేఖర్, కైసర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమిషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు భోగ భానుమతి, కుడికాల అఖిల, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, ఆర్పోలు వసంత, చంద్రకళ, ఖమరున్నీసా, సుజాత పాల్గొన్నారు.

సీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీహెచ్‌సీ(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలతో తయారు చేసిన బతుకమ్మల చుట్టూ వైద్యులు, మహిళలు ఉద్యోగులు సిబ్బంది పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ కేంద్రాల్లో..

మోటకొండూరు : మండల కేంద్రంతో పాటు తుక్కాపురం పీహెచ్‌సీ కేంద్రాల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి యశోధ, డీఐఓ డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని, డీపీహెచ్ఎన్ఓ సత్యావతి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : గుండాల మండల కేంద్రంలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత కొన్నేళ్లుగా మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలను 7వ రోజున చేయడం ఆనవాయితీగా వస్తుంది. సద్దుల బతుకమ్మ సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పాల్గొని ఆడి పాడారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు మాదరబోయిన సునీత, మాదరబోయిన యాదమ్మ, కుంచాల సుశీల, చిందం వరలక్ష్మితో పాటు గ్రామ మాజీ కోఆప్షన్ మెంబర్ ఆవుల లక్ష్మి పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఉద్యోగులు



భూదాన్‌పోచంపల్లి : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్



మోటకొండూరు : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వైద్య సిబ్బంది



ఆలేరురూరల్ : బతుకమ్మ ఆడుతున్న సీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది



గుండాల : సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని కాంగ్రెస్ బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పాక మల్లేశ్‌యాదవ్ అన్నారు. మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 100 మందికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, కొట్టం కరుణాకర్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, చింతల శ్రీశైలం, మక్తాల రమేశ్, ఉపునూతుల వెంకటేశం, బందెల ఆనంద్, మక్తాల గోవర్ధన్, రావుల అనిల్, నాగభూషణం, బాలెం మల్లేశ్, చిలుకల సంతోష్, రాజేశ్వర్, రెవెల్లి యాదయ్య, మేకల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

మున్సిపాలిటీల్లో ఉపాధి పథకాన్ని అమలు చేయాలి

మోత్కూరు : మున్సిపాలిటీల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన సీపీఎం పట్టణ మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేరళ రాష్ట్రంలో మున్సిపల్ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో ఉపాధి హామీ పనులను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో పేద ప్రజలు పనులు లేక జీవనోపాధికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాచకొండ రాములమ్మ, కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మహా సభలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, కూరపాటి రాములు, అంజయ్య, నరసింహ, తాహెర, పిచ్చమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

సీపీఎం మండల కార్యదర్శిగా గుండు వెంకటనర్సు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన గుండు వెంకటనర్సును సీపీఎం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. ఇటీవల జరిగిన సీపీఎం మండల మహా సభలో వెంకటనర్సును మండల కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలని రైతు సంఘం సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, రైతు సంఘం నాయకులు యాదిరెడ్డి, మన్నే పద్మా రెడ్డి, బోయపల్లి పురుషోత్తం రెడ్డి, గొంగిడి వెంకట్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, కూసుకుంట్ల అయన్ రెడ్డి, మేకల నరసింహ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): ధాన్యం రాశులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు రైతుల ధాన్యపు రాశులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకుడు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బుగ్గదేవేందర్, బైరపాక స్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలను విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ అనురాధ

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలను విస్మరించిందని మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో బతుకమ్మ పండుగ నిర్వహణకు రూ.10కోట్ల బడ్జెట్ కేటాయించడంతో పాటు మహిళలకు బతుకమ్మ చీరలను తయారు చేయించి పంపిణీ చేయించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న మొదటి బతుకమ్మ పండుగకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఆవుల మమత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్లాం స్వాతి తదితరులు ఉన్నారు.

మాకు న్యాయం చేయండి

- రాచకొండ సీపీని ఆశ్రయించిన తూప్రాన్‌పేట రైతులు

చౌటుప్పల్ రూరల్: భూమి కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్ చేయకుండా మమ్మల్ని మోసం చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామానికి చెందిన రైతులు నార్లకొండ మల్లయ్య, నార్లకొండ కిష్టయ్య, నార్లకొండ సత్తయ్యలు మంగళవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ నెల 4న రాచకొండ పోలీస్ కమిషనర్‌ను రైతులు కలవగా.. ఆయన సూచన మేరకు మంగళవారం వారు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. అనంతరం బాధిత రైతులు మాట్లాడుతూ.. మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి తండ్రి వద్ద సర్వే నంబర్ 122లో 2 ఎకరాల భూమి కొనుగోలు చేసినా దానిని మాకు రిజిస్ట్రేషన్ చేయకుండా మమ్మల్ని మోసం చేసి రియల్టర్లకు అమ్ముకున్నాడని ఆరోపించారు. అంతేకాకుండా 38 ఏళ్లుగా కబ్జాలో ఉన్నట్లుగా ఆర్ఐ పంచానామా చేశారని వాపోయారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే మాకు న్యాయం చేయకుండా స్థానిక ఎస్ఐ లక్ష్మయ్య బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు.

రాజకీయంగా దెబ్బతీయడానికే..

ఈ విషయంపై మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ.. తనను రాజకీయంగా దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నారని, ప్రస్తుతం ఈ కేసు భువనగిరి కోర్టులో కేసు నడుస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఎవరినీ బెదిరించలేదు

తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తాను ఎవరినీ బెదిరించలేదని ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని వారికి చెప్పానన్నారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన ఐదేళ్ల కుమారుడిని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న జడల సోని, రేయాన్ష్‌ల అంత్యక్రియలు మంగళవారం అశ్రు నయనాల మధ్య జరిగాయి. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, పాక మల్లేశ్, సామ మధుసూధన్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.

తండాల్లో ఎక్సైజ్, డీటీఎఫ్ అధికారుల తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్, డీటీఎఫ్ సిబ్బంది

భువనగిరి క్రైం: భువనగిరి మండలంలోని ఆకుతోటబాయి తండా, కడకండ్ల తండా, పచ్చర్లబోడు తండాల్లో భువనగిరి ఎక్సైజ్, డీటీఎఫ్ బృందం మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా నాటు సారా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాధాకిషన్, ఎస్సై గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : నిబంధనలు పాటించని స్టోన్ క్రషర్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడే దాసరి పాండు అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలోని స్టోన్ క్రషర్ వద్ద నిరసన తెలిపారు. క్రషర్ నుంచి భారీ బ్లాస్టింగ్‌లతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, మధుసూధన్ రెడ్డి, దేశెట్టి సత్యనారయణ, దేవేందర్, ప్యారారం వెంకటేష్, శ్రీపతి రాములు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అడ్డగూడూరు : మడంల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సుందర్ సోదరుడి కుమారుడు పిల్లి సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, వెంకటేశ్వర్లు, కడారి సైదులు, పిల్లి గంగయ్య, ఎలేందర్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానాలు.. కుంకుమార్చనలు.. హోమాలు

దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం భక్తులు దుర్గామాత మండపాల వద్ద పూజలు అన్నదానం, హోమాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : స్వర్ణగిరిలో ధాన్యలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత



యాదగిరిగుట్ట : దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీత



చౌటుప్పల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



రామన్నపేట : సిరిపురంలో నెలకొల్పిన దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : రేవనపల్లిలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



వలిగొండ : దుర్గామాత వద్ద నిర్వహించిన రుద్రయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మోత్కూరు : కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళా భక్తులు



రాజాపేట: దుర్గామాత వద్ద చండీ హోమం నిర్వహిస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం) : కూరెళ్లలో దుర్గామాత వద్ద గణపతి హోమం నిర్వహిస్తున్న భక్తులు



సంస్థాన్ నారాయణపురం : దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : గాంధీనగర్‌లో లక్ష పుష్పార్చన పూజలో పాల్గొన్న మహిళలు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మోత్కూరు : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మోత్కూరు బిక్కేరు వాగులో పారుతున్న గోదావరి జలాలకు పూలు, పసుపు, కుంకుమ వదిలి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గోదావరి జలాలతో బిక్కేరు వాగు పరివాహక ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, నీటిపారుదల శాఖ ఏఈ చంద్రశేఖర్, గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిలుమల్లు, రామచంద్రు, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వచ్చిన వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన మండల పరిధిలోని మానాయికుంట గ్రామానికి చెందిన బోడ ఐలమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన ననుబోతు లక్ష్మీ కుటుంబాన్ని ఆయన పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జోజి, పాశం సత్యనారాయణ, చిరంజీవి, దేశబోయిన వీరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కడారి శ్రీశైలం, తరాల శ్రీశైలం, ఉప్పల నాగేష్, మేడ బోయిన శ్రీను, మార్త వెంకన్న, కడారి శ్రీను పాల్గొన్నారు.



మోత్కూరు : గోదావరి జలాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సామేలు

తంగడపల్లి యాదయ్యకు నివాళి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన పంచాయతీకార్మికుడు తంగడపల్లి యాదయ్య మృతిచెందాడు. మంగళవారం సీఐటీయూ జిల్లా కమిటీసభ్యుడు మంచాల మధు, సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు రాంచంద్రారెడ్డి, గ్రామపంచాయతీవర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు బాబు, శ్రీను తదితరులు యాదయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఉపేందర్, జయమ్మ, శంకర్, శారద, బలరాం, యాదగిరి ఉన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సీతావానిగూడెం గ్రామానికి గీతకార్మికుడు తంతరపల్లి ఈశ్వరయ్య మృతదేహాన్ని గౌడ సంఘం మండల అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్, జిల్లా కార్యదర్శి కొయ్యడ నర్సింహ, మక్తాల పోషయ్య, తండ వెంకటేశం, యాదయ్య, బస్వయ్య, కట్కూరి సత్యనారాయణ సందర్శించి నివాళులర్పించారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

చౌటుప్పల్ రూరల్: హర్యానా రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం, మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, రమనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉడుగు వెంకటేష్,కట్ట కృష్ణ,బాతరాజు సత్యం,కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చెర్క జగన్నాథం వర్ధంతి

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని గోకారం గ్రామంలో మాజీ సర్పంచ్ చెర్క జగన్నాథం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గోకారం గ్రామంలో ఆయన స్థూపం వద్ద సీపీఎం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, తుర్కపెల్లి సురేందర్, వెంకటేశం, కొండే కిష్టయ్య, గరుదాసు నర్సింహ, సురేష్ పాల్గొన్నారు.

గుండాలకు గోదావరి జలాలు అందించిన ఘనత కేసీఆర్‌దే

గుండాల : గుండాల మండలానికి గోదావరి జలాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవాబుపేట రిజర్వాయర్‌తో గుండాల మండలానికి ఏడుసార్లు సాగు నీరందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గుండాల మండలానికి గతంలోనే గోదావరి జలాలు అందించి చెరువులు, కుంటలు నింపి రైతుల కళ్లల్లో ఆనందం చూశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గడ్డమీది పాండరి, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొంగు శ్రీశైలం, శ్రీనివాస్, గోల్కొండ రాములు, బండారు శ్రీనివాస్, జంపాల కొమురయ్య, అట్ల రంజిత్‌రెడ్డి, మాదరబోయిన శ్రీనివాస్, పిట్టల పూర్ణచంద్ తదితరులున్నారు.

సీఎం సహాయ నిధికి విరాళం

మోత్కూరు : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్ట పోయిన వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి తుంగతుర్తి నియోజకవర్గంలోని ఏడు సింగిల్‌విండోలు రూ.10 వేల చొప్పున రూ.70 వేల చెక్కును మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మోత్కూరు, నూతనకల్, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి, శాలిగౌరారం, అడ్డగూడూరు సింగిల్‌విండోల చైర్మన్లు వెంకటేశ్వర్లు, నాగం జయసుధ, కుంట్ల సురేందర్‌రెడ్డి, పాలెపు చంద్రశేఖర్, మురళీ, నిరంజన్‌రెడి పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ గణాతే, గొంగళ్ల మహేష్, రాచకొండ కృష్ణ, దోనేటి సత్యం, కూరపాటి శ్రవణ్, పాకపుల్లయ్య, లోడే లింగస్వామి, దయ్యాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.